RNI.No. TELTEL/2010/32434

TELANGANA RISING 2047

# అన్వేషణనేత్రం

ఎడిటర్ : గోల్ల రమేష్

తెలుగు దినపత్రిక

సంపుటి :12 సంచిక : 16 | శనివారం 9 మే 2026 | హైదరాబాద్ | పేజీలు : 8 , రూ.1.00



## ప్రజల భాగస్వామ్యంతోనే మూసీ అభివృద్ధి.. కేబినెట్ సబ్ కమిటీ

ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు(శుక్రవారం) సమావేశమైంది. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు.

2



## నియోజకవర్గాన్ని రాష్ట్రానికే
# ఆదర్శంగా తీర్చిదిద్దుతా

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రతినబూనారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కొడంగల్ చేరుకున్న సీఎంకు ఘనస్వాగతం లభించింది. ఈ పర్యటనలో ప్రధానంగా కొడంగల్‌లో పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సీఎం భూమిపూజ చేశారు. తిరుమల తరహాలోనే ఇక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

2


- నాడు నాటిన మొక్క.. నేడు మహావృక్షమైంది..
- శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ
- తిరుమల తరహాలోనే ఇక్కడ పూజా కార్యక్రమాలు
- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిన్నర లోపు పూర్తి చేస్తా
- వేగంగా భూసేకరణ ప్రక్రియ
- నియోజకవర్గాన్ని బంగారు తునకగా మారుస్తా
- కొడంగల్‌లో సీఎం రేవంత్ భావోద్వేగం!



## కరీంనగర్ ఘటనపై డీజీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై డీజీపీకి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో నిన్న(గురువారం) మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు.

2



## బెంగాల్ కొత్త సీఎంగా సువేందు
# అధికారి.. ప్రమాణ స్వీకారం

అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న తరుణం వచ్చేసింది. బెంగాల్ కొత్త సీఎంగా సువేందు అధికారిని బీజేపీ శాసన సభాపక్ష సమావేశంలో ఎన్నుకున్నారు. రేపు ఉదయం 11 గంటలకు బెంగాల్ సీఎంగా సువేందు అధికారి ప్రమాణం స్వీకారం చేయనున్నారు. కోల్‌కతా విశ్వబంధు కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన బీజేపీ శాసనసభా సమావేశంలో సువేందు అధికారిని నేతగా ఎన్నుకున్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమక్షంలో జరిగిన ఈ ఎన్నికలో బీజేపీ సీనియర్ నేత దిలీప్ ఘోష్ ఆయన పేరును ప్రతిపాదించారు. ఇదిలా ఉండగా ఓ మహిళతో సహా ఇద్దరికి డిప్యూటీ సీఎం పదవులు ఇవ్వబోతున్నారు. శనివారం ఉదయం కోల్‌కతా బ్రిగేడ్ గ్రౌండ్స్‌లో కొత్త సీఎం ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. ప్రధాని మోదీ, అమిత్‌షాతో పాటు పలువురు కేంద్ర మంత్రులు ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. పోలీసులు ఇప్పటికే బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్స్‌లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

**ఎవరూ ఈ సువేందు అధికారి..**

సుదేందు అధికారి.. ఈయన గతంలో మమత బెనర్జీకి కుడిభుజంగా ఉన్నారు. కానీ ఆ తర్వాత కొన్ని అనివార్య కారణాల వల్ల ఇతను టీఎంసీని వీడి బీజేపీలో చేరారు. ఆ తర్వాత మమతా బెనర్జీకి వ్యతిరేకంగా విపక్ష నేతగా వ్యవహరించారు. ఇతను రెండు సార్లు మమతా బెనర్జీపై పోటీ చేసి విజయం సాధించారు.



## రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య కేసు.. సంచలన విషయాలు వెల్లడించిన సీపీ సజ్జనార్

జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనూజను నిన్న (గురువారం) రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

2



## మోదీ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయి: రామచందర్‌రావు

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు వ్యాఖ్యానించారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయని పేర్కొన్నారు.

2



## యువకుడి దారుణ హత్య.. యువతి ఇంటి ముందు ఆందోళన.. ఉద్రిక్తం

సికింద్రాబాద్ చిలకలగూడలో ఓ యువకుడి దారుణ హత్య ఉద్రిక్తతలకు దారి తీసింది. బీటెక్ విద్యార్థి యువన్‌ను కొందరు దారుణంగా చంపేశారు. ఈ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు.

2

## యువత నిబద్ధతతో
# పనిచేయాలి: మంత్రి కొండా సురేఖ

యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈరోజు (శుక్రవారం) ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళోజీ కళాక్షేత్రంలో మెగా జాబ్‌మేళా ప్రారంభించారు.



2



2

## ఎన్ని ఇబ్బందులున్నా ప్రాణహిత ప్రాజెక్ట్‌ను నిర్మించి తీరుతాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు.

# నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతా

**నాడు నాటిన మొక్క.. నేడు మహావృక్షమైంది..**

**శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు భూమిపూజ**

**తిరుమల తరహాలోనే ఇక్కడ పూజా కార్యక్రమాలు**

**కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని**

**ఏడాదిన్నర లోపు పూర్తి చేస్తా**

**వేగంగా భూసేకరణ ప్రక్రియ**

**నియోజకవర్గాన్ని బంగారు తునకగా మారుస్తా**

**కోడంగల్‌లో సీఎం రేవంత్ భావోద్వేగం!**

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గమైన కొడంగల్ పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, నియోజకవర్గాన్ని రాష్ట్రానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ప్రతినబూనారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా మంత్రులు దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి మరియు ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి కొడంగల్ చేరుకున్న సీఎంకు ఘనస్వాగతం లభించింది. ఈ పర్యటనలో ప్రధానంగా కొడంగల్‌లో పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులకు సీఎం భూమిపూజ చేశారు. తిరుమల తరహాలోనే ఇక్కడ పూజా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అలాగే నియోజకవర్గ ప్రజల ఆరోగ్య అవసరాల కోసం 430 పడకల భారీ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. వీటితో పాటు దౌల్తాబాద్ వెంకటేశ్వర స్వామి, కోస్గి వేణుగోపాలస్వామి ఆలయాల అభివృద్ధి పనులకు కూడా శ్రీకారం చుట్టారు. శంకుస్థాపనల అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి భావోద్వేగంగా ప్రసంగించారు. తన రాజకీయ ప్రస్థానంలో కొడంగల్ కార్యకర్తల త్యాగాలను ఆయన గుర్తు చేసుకున్నారు. కొడంగల్ భూములు కృష్ణా జలాలతో తడవాలని ఆకాంక్షిస్తూ,



నారాయణపేట -- కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ఏడాదిన్నర లోపు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. భూసేకరణ ప్రక్రియ ఇప్పటికే వేగంగా పూర్తయ్యిందని, నిధులకు కొరత లేదని ఆయన స్పష్టం చేశారు. ఒకప్పుడు చదువు కోసం పక్క ఊర్లకు వెళ్లే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, నర్సింగ్ కాలేజీలతో పాటు సైనిక్ స్కూల్ కూడా ఇక్కడ ఏర్పాటు అవుతున్నాయని వెల్లడించారు. అలాగే, లగచర్ల వద్ద 2,300 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్క్, రాబోయే ఆరు నెలల్లో సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని ముఖ్యమంత్రి చెప్పారు. వికారాబాద్ రైల్వే లైన్ పనులు 90% పూర్తయ్యాయని, శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ నుంచి కొడంగల్ వరకు భారీ రహదారిని నిర్మిస్తున్నామని ఆయన వివరించారు. "2009లో మీరు నాటిన మొక్క ఈరోజు చెట్టుగా మారింది, ఆ చెట్టును మీరే కాపాడుకోవాలి" అని కోడంగల్ ప్రజలను కోరారు. పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. 2027 డిసెంబర్ నాటికి కొడంగల్‌లో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి, నియోజకవర్గాన్ని బంగారు తునకగా మారుస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృఢ నిశ్చయం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో సీఎంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



# ప్రజల భాగస్వామ్యంతోనే మూసీ అభివృద్ధి.. కేబినెట్ సబ్ కమిటీ

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రజా భవన్‌లో మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టుపై కేబినెట్ సబ్ కమిటీ ఈరోజు(శుక్రవారం) సమావేశమైంది. మూసీ పునరుజ్జీవనం ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతోనే అమలు చేస్తామని కేబినెట్ సబ్ కమిటీ స్పష్టం చేసింది. అభివృద్ధి పేరుతో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, ప్రజల ఆస్తులకు నష్టం లేకుండా ప్రాజెక్టును రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు అలైన్‌మెంట్ మార్పులు చేసి నిర్మాణాలపై ప్రభావం తగ్గించేలా ప్రణాళికలు సిద్ధం చేయనున్నారు. మూసీ నది పునరుజ్జీవనం ప్రాజెక్టును మొత్తం 55 కిలోమీటర్ల మేర 5 దశల్లో అభివృద్ధి చేపట్టనున్నారు. ఫేజ్-1కు 7,055 కోట్ల రూపాయల వ్యయం అంచనా వేశారు. ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (రుణదీ) నిధుల కోసం సాంకేతిక, ఆర్థిక చర్చలు పూర్తి అయ్యాయి. హిమాయత్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు, ఉస్మాన్ సాగర్ నుంచి బాపుఘాట్ వరకు పనులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. తొలి 5 కిలోమీటర్ల పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను కేబినెట్ సబ్ కమిటీ ఆదేశించింది. నదిలోని చెత్తను తొలగించి, రివర్ బెడ్ ప్రొఫైలింగ్‌ను ప్రభుత్వం చేపట్టనుంది. వరద నియంత్రణకు రిటైనింగ్ వాల్స్‌ను నిర్మించనున్నారు. మూసీ రెండు వైపులా రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం, నీటి నిల్వ కోసం బ్యారేజీలు, రివర్ ఫ్రంట్ అభివృద్ధి వంటి పనులు చేపట్టనున్నారు. నార్సింగి నుంచి గౌరెల్లి వరకు 55 కి.మీ. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఉప్పల్ భగాయత్ నుంచి గౌరెల్లి వరకు విస్తరణకు డీపీఆర్‌ను తయారీకి నిర్ణయం తీసుకున్నారు. ప్రాజెక్టు వివరాలను నగరవ్యాప్తంగా ప్రచారం చేయాలని సబ్ కమిటీ ఆదేశించింది. బస్టాండ్లు, ప్రధాన రోడ్లు, థియేటర్లలో ప్రచార వీడియోలు ప్రదర్శించనున్నారు. 2026 ఆగస్టు నాటికి పనులు ప్రారంభించడం లక్ష్యంగా నిర్ణయించారు. డిసెంబర్ 2027 నాటికి ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్ట్ సాంకేతిక పర్యవేక్షణకు ××, జీచీఖల సహకారం తీసుకోనున్నారు. ఈ సమావేశంలో మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ ఘటనపై డీజీపీకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్‌ను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యలపై డీజీపీకి బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేశారు. కరీంనగర్‌లో నిన్న(గురువారం) మాజీ మంత్రి గంగుల కమలాకర్ క్యాంప్ కార్యాలయంతో పాటు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వాహనంపై బీజేపీ కార్యకర్తలు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ అంశంపై డీజీపీకి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఫిర్యాదు చేశారు. బీఆర్ఎస్ నేతలపై దాడులను అరికట్టాలని, శాంతిభద్రతలను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

**అలా ప్రశ్నించినందుకే దాడులు: దాసోజు శ్రవణ్**

కరీంనగర్‌లో కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్‌పై దాడిని బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ ఖండించారు. రాష్ట్రంలో జరుగుతున్న దాడులపై డీజీపీ సీవీ ఆనంద్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కేసీఆర్ కొడుకువే నా అని కేటీఆర్‌ను ప్రశ్నించడం సరైందని కాదని కౌశిక్ రెడ్డి ప్రశ్నించినందుకే దాడులు చేశారని ఆరోపించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ తంబాకు తింటాడని అన్నందుకే దాడులు చేస్తారా అని నిలదీశారు. కేంద్ర హోం సహాయ మంత్రిగా ఉండి శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా బండి సంజయ్ వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అదుపు తప్పాయని భావిస్తున్నామని దాసోజు శ్రవణ్ వ్యాఖ్యానించారు.

**తగిన గుణపాఠం చెబుతాం: వివేకానంద గౌడ్**

బండి సంజయ్, ముఖ్యమంత్రి చీకటి ఒప్పందాలు.. వ్యాపారాలు అందరికి తెలుసని ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్‌కు అహకారం పెరిగిందన్నారు. 'మీ భాషపై మీ భాషలో చెబితే దాడులు చేస్తారా. కౌశిక్ రెడ్డి ఏమి తప్పు మాట్లాడారో చెప్పాలి. వచ్చేది మా ప్రభుత్వం. అప్పుడు బండి సంజయ్ గుజరాత్ వెళ్లి దాక్కోవాలి. అన్ని ఆధారాలను డీజీపీకి ఇచ్చాం. రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతాం' అని వివేకానంద గౌడ్ హెచ్చరించారు.

**శాంతిభద్రతలు దిగజారిపోయాయి: పల్లా రాజేశ్వర్ రెడ్డి**

తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారిపోయాయని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వెనుకబడిన రాష్ట్రాలలో ఏ విధంగా ఉన్నదో అదే తెలంగాణలో ఉందన్నారు. నచ్చని రాజకీయ పార్టీల నేతల కార్యాలయాలు, ఇళ్లపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్‌లో పోలీసుల చేతగానితనాన్ని డీజీపీకి వివరించినట్లు తెలిపారు. నిన్ను కౌశిక్ రెడ్డిని చంపాలని వచ్చారన్నారు. బండి సంజయ్ రెచ్చగొడితేనే కార్యకర్తలు వచ్చారని.. ఆయనపై కేసు నమోదు చేయాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

# రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య కేసు.. సంచలన విషయాలు వెల్లడించిన సీపీ సజ్జనార్

హైదరాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

జూబ్లీహిల్స్‌లోని ప్రశాసన్ నగర్‌లో రిటైర్డ్ డీజీ వినయ్ రంజన్ రాయ్ సతీమణి తనూజ (55) హత్యకు గురయ్యారు. ఈ హత్యకు సంబంధించిన వివరాలపై హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ వీసీ సజ్జనార్ మీడియాతో మాట్లాడారు. రిటైర్డ్ డీజీ సతీమణి తనూజ హత్య గావింపబడిందని తమకు మొదటగా సమాచారం వచ్చిందని తెలిపారు. రిటైర్డ్ డీజీ భార్య తనూజను నిన్న (గురువారం) రాత్రి రెండు గంటలకు దుండగులు హత్య చేశారని చెప్పుకొచ్చారు. నేపాలి గ్యాంగ్ పనిగా ప్రాథమికంగా తాము ఒక అంచనాకు వచ్చామని అన్నారు. కొన్ని క్లూస్ లభించాయని.. ఆ క్లూస్ ఆధారంగా ఈ కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. నేపాలి పనివాళ్లపై అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**పనిమనిషి కల్పన ఈ హత్య చేసింది..**

నేపాలి పని మనుషులు ఇంట్లో ఎవరూ లేనప్పుడు నేరాలకు పాల్పడుతున్నారని సీపీ సజ్జనార్ చెప్పుకొచ్చారు. నిన్న (గురువారం) రాత్రి రిటైర్డ్ డీజీ ఇంట్లో ఎవరు లేనప్పుడు పనిమనిషి కల్పన అనే మహిళ మరికొందరితో కలిసి ఈ క్రైమ్ చేసిందని తెలిపారు. నిందితులు వెనుకాల గేటు నుంచి ఇంట్లోకి ప్రవేశించారని పేర్కొన్నారు. ఈ ఘటన సమయంలో పిల్లలు ఇద్దరు పై ఫ్లోర్‌లో ఉన్నారని.. తనూజ గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్నారని వెల్లడించారు. ఇంట్లో ఉన్న పనిమనిషి కల్పనాతో బయట వ్యక్తులు కాంటాక్ట్ పెట్టుకొని ఈ క్రైమ్ చేశారని చెప్పారు. ప్రజలు భయాందోళనకు గురికావొద్దని.. నిందితులను త్వరలో పట్టుకుంటామని తెలిపారు.

**వాళ్లపై నిఘా ఉంచాలి..**

నేపాలి పనిమనుషులు ఇంట్లో ఏడాది, రెండో ఏడాది పనిచేసిన కూడా వాళ్లపై నిఘా ఉంచాలని సీపీ సజ్జనార్ అన్నారు. ఈ కేసును చాలా సీరియస్‌గా తీసుకుంటున్నామని తెలిపారు. చేతులు కట్టేసి నోట్లో గుడ్డలు కుక్కి ఆమెను ఈ గ్యాంగ్ హత్య చేసిందని చెప్పారు. రిటైర్డ్ డీజీ తల్లి కోసం తనూజ హైదరాబాద్ వచ్చారని తెలిపారు. ఇటీవల రిటైర్డ్ డీజీ తల్లి మరణించారని.. అప్పటి నుంచి మృతురాలు తనూజ ఇక్కడే ఉంటున్నారని వివరించారు. ఈ కేసులో ఎంత బంగారం, నగదు పోయిందనే అంశాలపై ఆరా తీస్తున్నామని సీపీ సజ్జనార్ తెలిపారు.

# యువకుడి దారుణ హత్య.. యువతి ఇంటి ముందు ఆందోళన.. ఉద్రిక్తం

సికింద్రాబాద్, అన్వేషనేత్రం ప్రతినిధి

సికింద్రాబాద్ చిలకలగూడలో ఓ యువకుడి దారుణ హత్య ఉద్రిక్తతలకు దారి తీసింది. బీటెక్ విద్యార్థి యువన్‌ను కొందరు దారుణంగా చంపేశారు. ఈ హత్యకు ప్రేమ వ్యవహారమే కారణంగా పోలీసులు అనుమానిస్తున్నారు. యువతి ఇంటి వద్ద యువన్ తల్లిదండ్రులు, బంధువులు ఆందోళనకు దిగారు. నిందితులను తమకు అప్పగించాలంటూ డిమాండ్ చేశారు. యువతి కుటుంబసభ్యులే యువన్‌పై దాడి చేసి, కత్తులతో విచక్షణారహితంగా పొడిచి చంపేశారని మృతుడి బంధువులు ఆరోపిస్తున్నారు. యువతి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించారు. మృతుడి కుటుంబసభ్యులతో మాట్లాడి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. నిన్న(గురువారం) యువన్ తన స్నేహితులతో కలిసి చిలకలగూడలో ఓ ఇంట్లో క్రికెట్ మ్యాచ్ చూస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ఇంట్లోకి చొరబడ్డారు. అనంతరం కత్తులతో, మారుణాయుధాలతో యువన్‌పై దాడి చేశారు. తల, గొంతు, శరీరభాగాల్లో తీవ్రమైన కత్తిపోట్లు కావడంతో యువన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. ఈరోజు(శుక్రవారం) ఉదయం యువన్ కుటుంబసభ్యులు యువతి ఇంటి వద్దకు చేరుకుని ఆందోళనకు దిగారు. తమకు న్యాయం చేయాలని, నిందితులను అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు.

**నిందితులను పట్టుకుంటాం: సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య**

యువన్ హత్యకు సంబంధించిన వివరాలను సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య మీడియాకు తెలియజేశారు. 'రాత్రి 8:30 గంటల సమయంలో యువన్ అనే యువకుడు హత్యకు గురయ్యాడు. ప్రేమ వ్యవహారం హత్యకు కారణంగా ప్రాథమికంగా తెలుస్తోంది. మృతుడి కుటుంబం గతంలో సీతాఫల్‌మండిలో ఉండేది. ఆ సమయంలోనే యువతి, యువన్‌కు మధ్య ప్రేమ మొదలైంది. జవహర్‌నగర్‌లో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రావడంతో నాలుగు నెలల క్రితం అక్కడికి యువకుడి కుటుంబం షిఫ్ట్ అయ్యింది. నిన్న రాత్రి స్నేహితులతో కలిసి యువన్ మ్యాచ్ చూస్తున్న సమయంలో ఒక్కసారిగా దాడి చేశారు. యువన్‌కు తీవ్రమైన కత్తిపోట్లు అయ్యాయి. ఆస్పత్రికి తరలించాక మరణించాడు. హత్యలో పరమేశ్ అనే వ్యక్తితో పాటు మరో ఐదు మంది పాలుపంచుకున్నట్లు తెలుస్తోంది. నిందితుల కోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశాం. త్వరలో నిందితులను అరెస్ట్ చేస్తాం. బాధిత కుటుంబానికి న్యాయం చేస్తాం. నిందితులకు డ్రగ్స్ అలవాటు ఉందా లేదా అని పరీక్షలు చేస్తాం. ఇప్పటికీ మృతుడు, ప్రేమించిన యువతి మాట్లాడుకుంటున్నారా? లేదా అని తెలియాల్సి ఉంది. హత్య కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాం. గతంలో నిందితులపై కేసులు గురించి ఆరా తీస్తాం. ఈ కేసులో అమ్మాయి ప్రమేయం, ఫోన్ సంభాషణలపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తాం. కుటుంబ సభ్యులు ఎలాంటి అపోహలకు పోవద్దు.. న్యాయం చేస్తాం' అని నరసయ్య పేర్కొన్నారు.

# మోదీ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతున్నాయి: రామచందర్‌రావు

హైదరాబాద్,

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈ నెల 10వ తేదీన తెలంగాణలో పర్యటిస్తున్నారని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచందర్‌రావు వ్యాఖ్యానించారు. ఈ సభ తర్వాత తెలంగాణ రాజకీయాలు మారబోతు న్నాయని పేర్కొన్నారు. ఈ సభ ఏర్పాట్లు అన్ని దాదాపు పూర్తి అయ్యాయని చెప్పుకొచ్చారు. పరేడ్ గ్రౌండ్‌లో మోదీ హాజరయ్యే సభ ఏర్పాట్లను ఇవాళ (శుక్రవారం) రామచందర్‌రావు పరిశీలించారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం.. ఈరోజు నుంచి రెండు రోజులపాటు పరేడ్ గ్రౌండ్ పరిసర ప్రాంతాలు అన్ని కేంద్ర బలగాల అధీనంలోకి వెళ్తాయని వెల్లడించారు. గ్రేటర్ ఎన్నికల ముందు మోదీ సభ జరగడం తమ పార్టీకి కలిసి వచ్చే అంశమని తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో మోదీ ప్రాధాన్యం చాలా ఉందని ఉద్ఘాటించారు. రెండు లక్షలకు పైగా మందితో ఈ సభ సక్సెస్ కాబోతుందని అన్నారు. బీజేపీ శ్రేణులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా మోదీ సభ కోసం తరలి వస్తున్నారని తెలిపారు. ఈ సభ కోసం ప్రత్యేక రైళ్లు, బస్సులను ఏర్పాటు చేశామని రామచందర్‌రావు పేర్కొన్నారు.

# ఎన్ని ఇబ్బందులున్నా ప్రాణహిత ప్రాజెక్ట్‌ను నిర్మించి తీరుతాం: మంత్రి జూపల్లి కృష్ణారావు

కొమురం భీం అన్వేషనేత్రం ప్రతినిధి

ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. శుక్రవారం ఉదయం తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత బ్యారేజీ నిర్మాణ స్థలాన్ని మంత్రులు జూపల్లి కృష్ణారావు, గడ్డం వివేక్ వెంకట స్వామి, ఎమ్మెల్యేలు, అధికారులు పరిశీలించారు. నీటి లభ్యతపై ఇరిగేషన్ అధికారులతో చర్చించారు. నాటు పడవలపై నదీ ప్రవాహాన్ని మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆదిలాబాద్‌లోని మూడు జిల్లాలకు సాగు నీరు అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. 150 మీటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మాణం జరుగుతుందని మంత్రి వెల్లడించారు. మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతామని అన్నారు. ముంపుకు గురయ్యే ప్రాంతాలకు నష్ట పరిహారం చెల్లిస్తామని చెప్పారు. ఎల్లుండి(మే 10) తెలంగాణకు వస్తున్న ప్రధాని మోదీ పెద్దమనసుతో ప్రాజెక్ట్ నిర్మాణానికి అనుమతులివ్వాలని కోరారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రాణహిత ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు.

**ప్రాణహిత మరుగున పడటానికి కారణం కేసీఆర్: మంత్రి వివేక్**

ప్రాణహిత ప్రాజెక్ట్ మరుగున పడటానికి కారణం మాజీ సీఎం కేసీఆర్ అని మంత్రి వివేక్ వెంకట స్వామి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో రూ.లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. ప్రాణహిత ప్రాజెక్ట్ కూడా నిర్మిస్తామని ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టారని వ్యాఖ్యానించారు. ప్రాజెక్ట్ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు. తెలంగాణ బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా సహకరించాలని మంత్రి వివేక్ కోరారు.

# యువత నిబద్ధతతో పనిచేయాలి: మంత్రి కొండా సురేఖ

హనుమకొండ,

యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దని మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యానించారు. యువత నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. టాలెంట్ ఆధారంగా మాత్రమే ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. ఉద్యోగాల్లో మహిళలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఈరోజు (శుక్రవారం) ప్రజాపాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా కాళోజీ కళాక్షేత్రంలో మెగా జాబ్‌మేళా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యే నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, కలెక్టర్ సత్యశారదదేవి పాల్గొన్నారు. ఈ జాబ్‌మేళాకు నిరుద్యోగులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడారు. సమాజంలో ఇప్పటి జనరేషన్‌లో చాలా మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. మనం తప్పు చేయనంతవరకూ ఎవరికీ భయపడొద్దని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

యువత ఒత్తిడికి లోనుకావొద్దు: ఎంపీ కడియం కావ్య

యువత ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా ఉండాలని వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యానించారు. నిత్యం మనలో మనం యుద్ధం చేసుకోవాలని అన్నారు. యువత ఉద్యోగాల ప్రయత్నాలను ఆపొద్దని చెప్పుకొచ్చారు. యువత కష్టపడి జీవితంలో ఉన్నత స్థితికి చేరుకోవాలని ఎంపీ కడియం కావ్య పేర్కొన్నారు.

ఏఐతో ఉద్యోగాలు పోతున్నాయి: నాగరాజు

ఏఐ వచ్చిన తర్వాత ఉన్న ఉద్యోగాలు పోతున్నాయని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. నేటి పోటీని తట్టుకుని నిలబడాలని అన్నారు. ఉద్యోగం ఎక్కడైనా చేసేందుకు నిరుద్యోగులు సిద్ధంగా ఉండాలని చెప్పుకొచ్చారు. ఆర్మీలో తెలంగాణ యువత ప్రాతినిధ్యం తక్కువ అని తెలిపారు. ఉద్యోగం రావాలంటే నైపుణ్యం కలిగి ఉండాలని అన్నారు. ప్రైవేటు ఉద్యోగంలో రాణించాలంటే స్కిల్స్ ముఖ్యమని చెప్పుకొచ్చారు. తల్లిదండ్రుల కళలు నెరవేరాలంటే కష్టపడాలని సూచించారు. యువత మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు.

# గోధుమ ధరల పతనం

## పిండి ధరలు మాత్రం పైపైకి

**న్యూఢిల్లీ,**

గోధమ ధరల పతనం రైతులను ఆందోళన కలిగిస్తోంది. మద్దతు ధరలు ఉన్నా, ఉత్పత్తి పెరిగిన కారణంగా ధరలు పడిపోతున్నాయి. దీంతో పలు రాష్ట్రాల్లో గోధులమలు పండించే రైతులు ఆందోళన చెందుతున్నారు. గోధుమల ధరలు ఎందుకు తగ్గుతున్నాయనే ప్రశ్నకు ఓ వ్యాపారి సమాధాన మిస్తూ ఉత్పత్తి పెరుగుతుందన్న అంచనాలు, సరుకు పెద్ద ఎత్తున రావడం, ప్రభుత్వం వద్ద 2.2 కోట్ల టన్నుల నిల్వలు ఉండడం కారణమని చెప్పారు. 'మండీలలో గోధుమ పిండిని తక్కువ ధరకు అమ్ముతున్నారు. అదే మాల్స్‌లో దాని ఖరీదు ఎక్కువగా ఉంటోంది. ఇది కఠోర వాస్తవం. రైతు నష్టపోతుంటే అది వినియోగదారుడికి ఆదాగా మారడం లేదు. మధ్యవర్తులు, బ్రాండెడ్ కంపెనీలు లాభపడుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం ప్రముఖ బ్రాండెడ్ సంస్థలు గోధుమ పిండి మార్కెట్‌ను తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నాయి. బ్రాండ్ విలువ, ప్యాకేజింగ్, పంపిణీ వ్యవస్థ వంటి అంశాలు ధరను ప్రభావితం చేస్తున్నాయి. అసంఘటిత రంగంలో పిండి మిల్లులు విద్యుత్ ఛార్జీలు, కార్మికులు, రవాణా వంటి స్థిర ఖర్చులను భరించాల్సి వస్తోంది. గోధుమల ధర పెరిగినప్పుడు ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకుంటుంది. నిల్వలపై పరిమితులు నిర్ణయిస్తుంది. ఎగుమతులపై ఆంక్షలు విధిస్తుంది. బహిరంగ మార్కెట్‌లో విక్రయిస్తుంది. ధర ఎంఎస్‌పీ కంటే తక్కువగా ఉన్నప్పుడు సేకరణను పెంచి రైతుల ప్రయోజనాలను కాపాడాలని ప్రయత్నిస్తుంది. అయితే ఈ మద్దతు అనేది రాష్ట్రాలన్నింటిలో ఒకేలా ఉండదు. ఫలితంగా అన్నదాతలు తమ పంటను తక్కువ ధరకే తెగనమ్ముకోవాల్సి వస్తోంది. ధరలు తగ్గినా వినియోగదారునికి కలిగే ప్రయోజనం స్వల్పమే. సేకరణ బలహీనంగా ఉన్నప్పుడు రైతులు అయిన కాడికి తమ పంటను విక్రయించుకోవాల్సి వస్తోంది. అదే సమయంలో రొ÷-టటెల తయారీకి ఉపయోగించే గోధుమ పిండి కోసం వినియోగదారులు గరిష్ట ధరలు చెల్లిస్తూనే ఉన్నారు.

# కేరళకు చేరుకున్న కాంగ్రెస్ పరిశీలకులు

## ముఖ్యమంత్రి అభ్యర్థిపై తర్జనభర్జనలు

**తిరువనంతపురం,**

కేరళంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై అనిశ్చితి కొనసాగుతోంది. ఫలితాలు వెలువడి మూడు రోజులు గడిచినప్పటికీ.. సిఎం అభ్యర్థి ఎవరన్న అంశంపై స్పష్టత వెలువడలేదు. 140 మంది సభ్యులున్న కేరళం అసెంబ్లీలో యుడిఎఫ్ 102 స్థానాలు గెలుచుకున్న సంగతి తెలిసిందే. ఈ కూటమిలో కాంగ్రెస్ 63 స్థానాలను గెలుచుకోగా, దాని మిత్రపక్షమైన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఐయుఎంఎల్) 22 స్థానాల్లో విజయం సాధించింది. కేరళం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కేపీసీసీ) కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలతో తన మొదటి శాసనసభ పక్ష సమావేశాన్ని తిరువనంతపురంలో గురువారం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి అభ్యర్థిపై చర్చలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. వి.డి. సతీసన్, కె. సురేష్, దీప్‌దాస్ మున్షీ సహా పలువురు సీనియర్ నేతలు కాంగ్రెస్ పార్టీ పరిశీలకులైన ముకుల్ వాస్నిక్, అజయ్ మాకెన్‌లను కలిసేందుకు తిరువనంతపురం లోని తాజ్ హోటల్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపి కె.సురేష్ మీడియాతో మాట్లాడారు. ఈ చర్చలు కాంగ్రెస్ హైకమాండ్ పక్రియలో ఒక భాగమని అన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం కాంగ్రెస్‌కు మెజారిటీ వచ్చినా, రాకపోయినా సిఎల్ పి నేతను ఎంపికే చేసేందుకు కాంగ్రెస్ హైకమాండ్ పరిశీలకులను పంపుతుందని అన్నారు. ఇదే పక్రియ కేరళలోనూ చేపట్టనున్నారని అన్నారు. హైకమాండ్ ఇద్దరు అత్యంత సీనియర్ నాయకులను, వర్కింగ్ కమిటీ సభ్యులను పరిశీలకులుగా నియమించిందని అ న్నారు. గతంలో కేరళ బాధ్యతలు చేపట్టిన, రాష్ట్ర రాజకీయాలపై అవగాహన ఉన్న సీనియర్ నేత ముకుల్ వాస్నిక్, ప్రస్తుతం ఏఐసీసీ కోశాధికారిగా ఉన్న అజయ్ మాకెన్లను పరిశీలకులుగా నియమించిందని అన్నారు. వారు ప్రస్తుత పరిస్థితిని పరిశీలించి, ఎమ్మెల్యేలు, ఇతర సీనియర్ నేతలతో చర్చలు జరపనున్నారని అన్నారు. చర్చల అనంతరం హైకమాండ్‌కు ఒక నివేదికను పంపనున్నాని చెప్పారు. ఆ నివేదిక ఆధారంగా, హైకమాండ్ సీనియర్ నాయకులతో చర్చించిన తర్వాత, ముఖ్యమంత్రి అభ్యర్థిపై తగిన నిర్ణయం తీసుకుంటారని అన్నారు.

# నిధులు లేని కార్పోరేషన్లకు చైర్మన్ల నియామకం

**నిజామాబాద్,**

సీఎం రేవంత్‌రెడ్డికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడంపై ఉన్న శ్రద్ధ నిధులు విడుదల చేయడంపై లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిధులు, విధులు లేకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేసిన ఘనత రేవంత్‌రెడ్డికే దకుతుందని విమర్శించారు. మాల, మాదిగ, సంతు సేవాలాల్, కుమ్రంభీం, ఏకలవ్య, మైనార్టీ కార్పొరేషన్లకు ఒక రూపాయి కేటాయించకుండా నిర్లక్ష్యం ప్రదర్శించడం, వారి పట్ల చూపుతున్న వివక్షకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదిరాజ్, యాదవ, మున్నూరు కాపు, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, మేదర, వాల్మీకి, బోయ తదితర కార్పొరేషన్లకు కేటాయించిన నిధుల్లో ఒక రూపాయి కూడా ఖర్చు చేయకపోవడం సిగ్గుచేటని అన్నారు.కార్పొరేషన్లను రాజకీయ పునరావాస కేంద్రాలుగా మార్చి ఏం సాధిస్తారని ప్రశ్నించారు. రేవంత్‌రెడ్డి సంక్షేమం కంటే అనుచరులను సంతృపిపరచడంపైనే ఎక్కువ దృష్టి పెట్టారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం 17 కార్పొరేషన్లకు చైర్‌పర్సన్లు ప్రకటించడం పట్ల తీవ్రంగా స్పందించారు. ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న 33 కార్పొరేషన్లకు నిధులు కేటాయించడంలో తీవ్ర నిర్లక్ష్యం చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు మరికొందరికి కార్పొరేషన్ పదవులు ఇవ్వడం హాస్యాస్పదమని ఆక్షేపించారు. నిధులు విడుదల చేయకపోవడంతో, మొదటి దఫాలో నియమితులైన చైర్మన్లు ప్రజలకు ఒక రూపాయి కూడా సాయం చేయకుండా వారి పదవీకాలాన్ని ముగించారని గుర్తు చేశారు. 33 కార్పొరేషన్లకుగాను 21 కార్పొరేషన్లకు ఒక రూపాయి కూడా ఇవ్వకుండా వాటి అసలు ఉద్దేశాన్ని నీరుగార్చారని మండిపడ్డారు. ఇదే విషయాన్ని అసెంబ్లీ లో నిలదీస్తే సరైన సమాధానం లేదని పేర్కొన్నారు. కార్పొరేషన్లకు చైర్మన్లను నియమించి చేతులు దులుపుకోవడం మానేసి, ఆయా కులాల సంక్షేమం, సమగ్ర అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.

# చేపలవేటపై నిషేధంతో కొండెక్కిన ధరలు

**చెన్నై,**

తమిళనాడు రాయపురం నియోజకవర్గంలోని కాశిమేడు ఫిషింగ్ హార్బర్‌లో చేపల ధరలు రెండింతలు పెరగడంపై మాంసాహారులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం చేపల వేట నిషేధం అమల్లో ఉన్నందు వల్ల సముద్ర గర్భంలోకి చేపల వేటకు మర పడవలు వెళ్లలేని పరిస్థితి. దీంతో రాయపురం, కాశిమేడు, పట్టిణంబాక్కం, కోవలం, నాగపట్టిణం, నాగూర్, పుదుకోట, రామనాథపురం, రామేశ్వరం తదితర సముద్రతీర జిల్లాల్లో వేల సంఖ్యలో మరపడవలు నిలిచిపోయాయి. అదే సమయంలో ఇంధనంతో పనిచేయని చిన్న నాటు పడవలు, ఫైబర్ బోట్లలో చేపల వేటలో పాల్గొనేందుకు అనుమతించారు. ఈ పడవల్లో సముద్రంలోకి వెళు తున్న మత్స్యకారులు తమ వలల్లో చిక్కిన చేపలు, రొయ్యలు, పీతలతో తీరానికి చేరుకుని వేలం ద్వారా విక్రయిస్తున్నారు. దీంతో చేపల మార్కెట్లు కొనుగోలుదారులతో కిటకిటలాడుతుంటాయి. సముద్రంలోకి వెళ్లి కాశిమేడు ఫిషింగ్ హార్బర్‌కు చెప్పుకోదగ్గ స్థాయిలో చేపలతో జాలర్లు తిరిగొచ్చారు. కిలో వంజరం రూ.1,500, బ్లాక్‌వవ్వాల్ రూ.1,200, వైట్‌వవ్వాల్ రూ.1,600, ఐవ్‌వవ్వాల్ రూ.1,900, పారై రూ.700, సంకర రూ.700, పీతలు రూ.600, రొయ్యలు రూ.500, టైగర్ రొయ్యలు రూ.1,400కు విక్రయించారు.



# ప్రజా సమస్యలకు వందశాతం పరిష్కారం


**సమిష్టి పితో..ప్రజలకు జవాబుదారీతనం**

**పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు**

**సింగపూర్ పాలనా విధానంపై అధ్యయనం**

**మోడల్‌గా ఓ జిల్లాలో అమలు చేసి చూద్దాం**

**కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు దిశానిర్దేశం**



**అమరావతి,**

ప్రజా సమస్యలను వంద శాతం పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ప్రభుత్వ సేవలపై ప్రజలు సంతృప్తి చెందాలన్నారు. సచివాలయంలో ఏడో విడత కలెక్టర్ల సదస్సులో అధికారులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. అందరం సమష్టిగా పని చేయాలని, ప్రజలకు జవాబుదారీగా ఉండాలని చెప్పారు. సరిగా పరిపాలించకపోతే ప్రజలు ఆమోదించే అవకాశం లేదని, ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఇదే విషయం స్పష్టమైందన్నారు. 'ప్రజా సంతృప్తే నాకు కొలమానం. ప్రస్తుతం రూ.9.74 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయి. గత ప్రభుత్వం కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులను దారి మళ్లించింది. దీంతో కేంద్రం నిధులు ఇవ్వడం ఆపేసింది. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి ఆగిపోయింది. అభివృద్ధి లేకుంటే సంపద లేదు.. సంపద లేకుంటే సంక్షేమం లేదు. రాయల్ ఎన్‌ఫీల్డ్ పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకురాగలిగాం. పెట్టుబడుల కోసం 28 ఉత్తమ విధానాలు తీసుకొచ్చాం. గ్రీన్ ఎనర్జీ, డేటా సెంటర్ పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది. దేశంలో ఉన్న అతిపెద్ద కంపెనీలన్నీ ఏపీలో ఏర్పాటు కాబోతున్నాయి. వారానికో కంపెనీ తీసుకొస్తున్నాం. రోజుకో శంకుస్థాపన చేస్తున్నాం. ప్రజల కోసం పనిచేసే వ్యక్తులు ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని చంద్రబాబు అన్నారు.మంత్రుల సింగపూర్ పర్యటనపై జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఇచ్చిన ప్రజెంటేషన్ తదితర అంశాలపై సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. నేర్చుకోవటం అనేది నిరంతర పక్రియ అని తెలిపారు. అత్యుత్తమ విధానాలు ఎక్కడున్నా అమలు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. సింగపూర్‌లో అనుసరిస్తున్న పాలనా విధానాలు అక్కడి ప్రజల విశ్వాసాన్ని దక్కించుకున్నాయని చెప్పారు. సింగపూర్‌లోని అత్యుత్తమ విధానాలను తీసుకుని ఓ జిల్లాను మోడల్‌గా అభివృద్ధి చేద్దామని అన్నారు. సింగపూర్ విధానాల అమలుకు 90 రోజుల యాక్షన్ ఎ÷-లాన్ తయారు చేసి పర్యవేక్షణ చేయాలని సూచించారు. 'నేను కాదు మనం అనే విధానంలో ముందుకు వెళ్తాం.. ఈ విధానం నేటి నుంచి నాతో మొదలవుతుంది' అని సీఎం పేర్కొన్నారు. బెంచ్ మార్క్ సెట్ చేసేలా ఏపీ అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో రోజుకో ఎంఓయూ.. వారానికో శంకుస్థాపన జరుగుతోందన్నారు. వేగంగా పనిచేయాలని.. అంతే వేగంగా అభివృద్ధి చూపించాలని సూచించారు. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్ స్లోగన్‌కే పరిమితం కాకూడదన్నారు. పబ్లిక్ రిలేషన్స్ ఎంత ముఖ్యమో... పబ్లిక్ డెలివరీ అంతే ముఖ్యమని స్పష్టం చేశారు. వినూత్నంగా ఆలోచిస్తే నిధుల కొరతను అధిగమించవచ్చున్నారు. జిల్లా కలెక్టర్ల మధ్య అభివృద్ధిలో పోటీ ఉండాలని తెలిపారు. కాలేజీ రోజుల్లో రాయల్ ఎన్‌ఫీల్డ్ డ్రైవ్ చేశానని... ఇప్పుడు ఆ సంస్థను ఏపీకి తెచ్చామని కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

# పిఠాపురం టిడిపిలో మార్పులు

## టిడిపి ఇన్‌ఛార్జ్‌గా వర్మకు ఉద్వాసన

**అమరావతి,**

పిఠాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. పిఠాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ బాధ్యతల్లో ఆ పార్టీ హై కమాండ్ మార్పు చేసింది. ప్రస్తుత ఇన్‌చార్జ్, పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వత్సవాయి సత్యనారాయణ వర్మను ఆ బాధ్యతల నుంచి తప్పిస్తూ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. త్వరలో నియోజకవర్గ పార్టీ వ్యవహారాల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేస్తామని తెలిపింది. ఈ కమిటీ నియామకంపై కసరత్తును టీడీపీ హై కమాండ్ ప్రారంభించింది. వీలైనంత త్వరగా కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు అధిష్ఠానం స్పష్టం చేసింది. ఈ విషయంపై పిఠాపురం మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడారు. తెలుగుదేశం పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. పలురకాల సమీకరణాలతో టీడీపీలో మార్పులు జరుగుతుంటాయని చెప్పుకొచ్చారు. చివరగా పార్టీ బాగుండేలా హై కమాండ్ చూడాలని అన్నారు. మంత్రి నారా లోకేశ్ తనతో మాట్లాడిన తర్వాతే పిఠాపురం టీడీపీలో నూతన కమిటీ ఏర్పాటును నిర్ణయించారని తెలిపారు. టీడీపీలో నాయకులే ఇక్కడ నిర్వహణ చేస్తారని.. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా దానికి తాను పూర్తిగా సహకరిస్తానని వర్మ స్పష్టం చేశారు.

# పంజాబ్‌లో ఇడి సోదాలు

## కిందకు విసిరేసిన రెండు నోట్ల కట్టల బ్యాగులు

## కారులో వచ్చిన డ్రైవర్ వాటితో పరార్

**చండీఘడ్,**

పంజాబ్ లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు సోదాలు నిర్వహిస్తుండగా.. అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఈడీ దాడుల భయంతో.. రూ.500 నోట్ల కట్టలతో నిండిన రెండు బ్యాగులను కిందకు విసిరేశారు. ఆ తర్వాత ఓ వాహనంలో అక్కడికి వచ్చిన డ్రైవర్ ఆ బ్యాగులు తీసుకుని పరారయ్యాడు. ప్రస్తుతం ఈ విషయం చర్చనీయాంశం అయింది. గ్రేటర్ మొహాలీ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ లో భూవినియోగ అనుమతుల్లో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న నితిన్ గోహల్‌కు, పంజాబ్ సీఎం భగవంత్ మాన్‌కు ఓఎస్డీగా ఉన్న రజబీర్ ఘుమాన్‌తో సంబంధాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కాగా.. ఈ కేసుకు సంబంధించి పంజాబ్, చండీగఢ్ లలోని పలువురు బిల్డర్లు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు సంబంధించిన భవనాలు, కార్యాలయాల్లో ఈడీ అధికారులు గురువారం సోదాలు చేశారు. ఈ క్రమంలోనే మొహాలీలోని ఖరార్‌లో ఉన్న ఓ అపార్ట్‌మెంట్‌లోకి అధికారులు చేరుకోగానే.. అక్కడినుంచి రూ.500 నోట్ల కట్టలతో నిండిన రెండు బ్యాగులను ఎవరో కిందకి విసిరేశారు. అదే సమయంలో ఓ వాహనంపై వచ్చిన డ్రైవర్ వాటిని తీసుకొని అక్కడినుంచి పరారయ్యాడు. నోట్ల కట్టలతో ఉన్న బ్యాగు దృశ్యాలను ఎవరో సోషల్ మీడియాలో షేర్ చేయగా.. తాజాగా అది వైరల్ అవుతోంది. అయితే ఈ ఘటనను ఈడీ అధికారులు ఇంకా ధ్రువీకరించలేదు.

# తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారం

## ఏకసభ్య కమిషన్ నివేదికపై కమిటీ

**అమరావతి,**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీ వ్యవహారంపై ఏకసభ్య కమిషన్ నివేదికపై చర్యలు తీసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కమిటీని నియమించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ సాయి ప్రసాద్ జీవో నంబర్ 900ను జారీ చేశారు. ఏకసభ్య కమిషన్ నివేదికలో బయటపడిన అంశాలు, సిఫార్సులను వివరంగా అధ్యయనం చేయాలని ఆదేశించింది. పాలనాపరంగా అధికారులపై తీసుకోవాల్సిన క్రమశిక్షణ చర్యలు, న్యాయపరంగా ముందుకు వెళ్లాల్సిన అంశాలపై సూచనలు చేయాలని కమిటీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఏకసభ్య కమిషన్ నివేదికలోని నిర్ణీత కాల వ్యవధిలో అమలు చేయాల్సిన అంశాలను సూచించాలని ప్రభుత్వం తెలిపింది. ఈ సిఫార్సులను అమలు చేసేందుకు తగిన పర్యవేక్షణ యంత్రాంగం ఏర్పాటు చేయడం వంటి అంశాలపై కమిటీ సూచనలు ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. కమిటీ తన నివేదికను వారం రోజుల్లో ప్రభుత్వానికి సమర్పించాలని జీవోలో స్పష్టంగా సూచించింది.

# ముగ్గురి ప్రాణాలు తీసిన ఈత సరదా

## హల్దీ వాగులో మునిగి మగ్గురు యువకుల దుర్మరణం

**సిద్దిపేట,**

సిద్దిపేట జిల్లా వర్గల్ మండలంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా ఈతకు వెళ్లిన ముగ్గురు యువకులు హల్దీ వాగులో మునిగి ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఒక శుభకార్యానికి హాజరై, ఆ సంతోషాన్ని పంచుకోవాల్సిన యువకులు విగతజీవులుగా మారడంతో వారి కుటుంబాల్లో తీరని శోకం మిగిలింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. మెదక్ జిల్లా నర్సాపూర్‌కు చెందిన ప్రశాంత్ (27), వికాస్ (27), ఆనంద్ రెడ్డి (27) అనే ముగ్గురు స్నేహితులు బుధవారం నాడు మెదక్ జిల్లా తూప్రాన్‌లో జరిగిన ఒక పెళ్లి వేడుకకు హాజరయ్యారు. వివాహ వేడుక అనంతరం, గురువారం ఉదయం తిరుగు ప్రయాణంలో సిద్దిపేట జిల్లా వర్గల్ మండలం నాచారం సమీపంలోని హల్దీ వాగు వద్దకు చేరుకున్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో.. సరదాగా వాగులో ఈత కొట్టాలని నిర్ణయించు కున్నారు. వాగులోకి దిగిన ఈ ముగ్గురు స్నేహితులకు నీటి లోతుపై అవగాహన లేకపోవడంతో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. గల్లంతైన యువకుల కోసం స్థానికులు, పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం పోలీసులు మరియు గజ ఈతగాళ్ల సహాయంతో గాలించగా.. ముగ్గురి మృతదేహాలు లభ్యమయ్యాయి. మృతులంతా ఒకే వయసు వారు (27 ఏళ్లు) కావడంతో ఆ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఒకే ఊరికి చెందిన ముగ్గురు యువకులు, అందులోనూ ప్రాణ స్నేహితులు ఇలా ఒకేసారి మృతి చెందడంతో నర్సాపూర్‌లో విషాదం నెలకొంది. పెళ్లికి వెళ్లి వస్తామని చెప్పిన కొడుకులు శవాలై రావడంతో తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదిస్తున్నారు. పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. జలాశయాలు, వాగుల వద్దకు వెళ్లేటప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలని, నీటి లోతు తెలియకుండా లోపలికి వెళ్లడం ప్రాణాంతకమని ఈ ఘటన మరోసారి హెచ్చరిస్తోంది.

# ప్రజాసంక్షేమం లక్ష్యంగా టిడిపి పాలన

## మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

**ఒంగోలు,**

ప్రజాసంక్షేమం, సామాజిక న్యాయం కోసం టీడీపీ పనిచేస్తోందని ఆంధ్రప్రదేశ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావంతోనే సమాజంలో విప్లవాత్మక మార్పులు వచ్చాయని చెప్పుకొచ్చారు. వెలిగొండ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేసి జగన్ ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. జగన్ చేసిన మోసాన్ని వైసీపీ నేతలే స్వయంగా ఒప్పుకున్నారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. ఈ మేరకు వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో విలువలు లేని పార్టీ వైసీపీ అని ఎద్దేవా చేశారు. బుధవారం ఒంగోలులో టీడీపీ పార్లమెంట్ నూతన భవనానికి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి డీబీవీ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జులు, నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డీబీవీ స్వామి మాట్లాడారు. దివంగత మాజీ సీఎం నందమూరి తారక రామారావు వేసిన పునాదులతో 44 ఏళ్ల నుంచి టీడీపీ జెండా రెపరెపలాడుతోందని మంత్రి ఉద్ఘాటించారు. ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడుస్తూ చంద్రబాబు, లోకేశ్ పార్టీని మరింత బలోపేతం చేస్తున్నారని వ్యాఖ్యానించారు.



RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**సంపాదకీయం...**

# ప్రాంతీయ నేతలను వెంటాడుతున్న బిజెపి



పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని అఖండ విజయం వైపు నడిపించిన సువెందు అధికారి తమ పార్టీ తదుపరి టార్గెట్ 2027 ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలపై ఉందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ఎస్‌పి అధినేత అఖిలేష్ యాదవ్‌ను ఉద్దేశించి 'మమతా (బెనర్జీ), తేజస్వి (యాదవ్), రాహుల్ (గాంధీ) పని అయిపోయింది. తదుపరి అఖిలేశ్ (యాదవ్) వంతు' అని ఆయన స్పష్టం చేశారు. అంటే, వచ్చే ఏడాది ఎన్నికల తర్వాత రాజకీయంగా అఖిలేశ్ ఉనికి ప్రశ్నార్థకం కాగలదని సంకేతం ఇచ్చారు. జాతీయ స్థాయిలో బిజెపికి కాంగ్రెస్ ప్రధాన ప్రత్యర్థి అయినప్పటికీ, ఒకొక్క రాష్ట్రంలో బలమైన ప్రాంతీయ పార్టీలను ఎంచుకొని రాజకీయంగా వాటిని నిర్వీర్యం చేయడం పట్ల బిజెపి వ్యూహాత్మకంగా దృష్టి సారిస్తున్నట్లు స్పష్టం అవుతుంది. ముందుగా సుదీర్ఘకాలం మిత్రపక్షాలైన అకాలీదళ్, శివసేన, జెడియు, ఆ తర్వాత టిడిపి వంటి పార్టీలపై దృష్టి సారించింది. ఆ తర్వాత ఆయా రాష్ట్రాలలో తమ ఎదుగుదలకు అడ్డంకిగా మారిన ఎన్‌సిపి, బిజెడి వంటి పార్టీలను వెంటాడింది. అన్నాడిఎంకెను సైతం నిర్వీర్యం కావించడంలో కీలకంగా వ్యవహరించింది. తాజా ఎన్నికలలో మరో ఇద్దరు బలమైన ప్రాంతీయ నాయకులైన మమతా బెనర్జీ, ఎంకె స్టాలిన్‌లను చివరకు అసెంబ్లీకి సైతం ఎన్నిక కాకూండా చేయగలిగింది. తద్వారా రాజకీయంగా వారిద్దరూ బిజెపిని ప్రశ్నించే స్థాయిలో లేకుండా చేయగలిగింది. కొత్తగా పార్టీ పెట్టి, తమిళనాడులో అధికారంలోకి వస్తున్న విజయ్‌ను ఇప్పుడే ప్రమాదకర ప్రత్యర్థిగా పరిగణించడం లేదు. 2024 ఎన్నికలలో సొంతంగా బిజెపి లోక్ సభలో మెజారిటీ తెచ్చుకోలేకపోయినా, టిడిపి, జెడియు మద్దతు అవసరమైనా ఆ రెండు పార్టీలు తమను ఎదిరింపలేని విధంగా చేసుకున్నారు. నితీశ్ కుమార్‌ను ముఖ్యమంత్రి పదవికి దూరం చేసి బీహార్‌లో బిజెపి ముఖ్యమంత్రిని తీసుకు వచ్చారు. ఈ విషయంలో దారిలోకి రాకపోతే జెడియు ముక్కలై, రాజకీయ ఉనికి కోల్పోయే పరిస్థితి ఏర్పడొచ్చనే భయం కలిగించారు. ఒకసారి జైలుకు వెళ్లి వచ్చిన చంద్రబాబు నాయుడు సైతం కేంద్రాన్ని ఎదిరించి రాజకీయ మనుగడ సాగింపలేమని గ్రహించారు. అందుకనే బిజెపికి నమ్మకమైన మిత్రునిగా ఉండేందుకు ప్రతి క్షణం ప్రయత్నిస్తున్నారు. వైసిపి, బిఆర్ఎస్ వంటి పార్టీలు సైతం కేంద్రంతో ఘర్షణకు సిద్ధంగా లేవు. తమిళ ఆత్మగౌరవం చుట్టూ జరిగే పోరాటంగా ఎన్నికలను చిత్రీకరించడానికి డిఎంకె పట్టుదలతో చేసిన ప్రయత్నాన్ని అధికార వ్యతిరేకత స్పష్టంగా ఓడించింది. తమిళుల హక్కుల కోసం పోరాడిన ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా తన సొంత ఎన్నికల్లో ఓడిపోయారు. కేంద్రాన్ని నిలదీసే ప్రయత్నం తరచూ చేస్తున్న నాయకులకు తాజాగా తగిలిన ఎదురుదెబ్బ అని చెప్పవచ్చు. జాతీయ స్థాయి నాయకత్వం కోసం ఆరాటపడుతున్న మమతా బెనర్జీ సైతం కోలుకోలేని ఎదురుదెబ్బ తిన్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ సాంకేతికంగా జాతీయ పార్టీ అయినప్పటికీ, అది కూడా పంజాబ్, ఢిల్లీ వంటి కొన్ని ప్రాంతాలలో మాత్రమే శక్తివంతంగా ఉంది. దాని ప్రాంతీయ ప్రాబల్యం క్రమంగా తగ్గిపోతోంది. ఇటీవల, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో బిజెపి చేతిలో ఓడిపోయిన వెంటనే, ఆమ్‌ఆద్మీ పార్టీ ఏడుగురు రాజ్యసభ ఎంపిలను బిజెపికి కోల్పోయింది. ఆ వెంటనే జరిగిన గుజరాత్ స్థానిక సంస్థల ఎన్నికలలో వచ్చే ఏడాది జరిగే అసెంబ్లీ ఎన్నికలలో రిహార్సల్ అని ప్రకటించిన ఆ పార్టీ ఎటువంటి ప్రభావం చూపలేకపోయింది. ఇప్పుడు వచ్చే ఏడాది జరిగే పంజాబ్ అసెంబ్లీ ఎన్నికలలో ఆప్‌ను నిర్వీర్యం చేసేందుకు బిజెపి పట్టుదలతో ప్రయత్నాలు ప్రారంభిస్తున్నట్లు ఏడుగురు రాజ్యసభ సభ్యుల ఫిరాయింపు స్పష్టం చేస్తున్నది. మరోవంక, కాంగ్రెస్ సైతం ఆప్‌ను గద్దె దించి ఆ రాష్ట్రంలో పాగా వేసేందుకు ప్రయత్నిస్తున్నది. ఆప్ ప్రాబల్యం ఇతర రాష్ట్రాలకు విస్తరింపకుండా అడ్డుకొనేందుకు బిజెపి, కాంగ్రెస్ ఎవ్వరికీ వారుగా ప్రయత్నాలు చేస్తున్నారు. సాంకేతికంగా జాతీయ పార్టీ అయిన సిపిఎం కూడా, వాస్తవానికి కేరళ అనే ఒకే రాష్ట్రానికి పరిమితమై, కేవలం ఒక ప్రాంతీయ పార్టీగా మిగిలిపోయింది. కేరళలో సిపిఎంపై మరో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ సాధించిన విజయం, మరో బలమైన ప్రాంతీయ నాయకత్వానికి ఎదురు దెబ్బగానే భావించాలి. అదే విధంగా, 2024లో ఒడిశాలో నవీన్ పట్నాయక్ బిజు జనతా దళ్‌ను బిజెపి ఓడించి, ముఖ్యమంత్రిగా పట్నాయక్ 24 ఏళ్ల పదవీకాలాన్ని ముగించింది. ఈ ధోరణికి విరుద్ధంగా నిలిచిన ఒక ప్రాంతీయ పార్టీ హేమంత్ సోరెన్ జార్ఖండ్ ముక్తి మోర్చా. ఎన్నికల ముందు ఓ కేసులో ఇడి అరెస్ట్ చేయడం ద్వారా అక్కడ ఆ పార్టీ ప్రాబల్యానికి అడ్డుకట్ట వేసేందుకు, తద్వారా తిరిగి తమ ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు బిజెపి తీవ్రంగా ప్రయత్నించింది. అయితే, ఆ తర్వాత జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో బిజెపిని ఓడించడంలో సోరెన్ విజయం సాధించారు. ఇది కాకుండా, జమ్మూ కశ్మీర్‌లో ఒమర్ అబ్దుల్లా నేతృత్వంలో నేషనల్ కాన్ఫరెన్స్ తన స్థానాన్ని పదిలపరుచుకుంటోంది. అయితే, ముస్లింలు అధిక సంఖ్యలో ఉన్న ఈ కేంద్రపాలిత ప్రాంతం, బిజెపి స్థిరపడటానికి అనువైన ప్రదేశం కాదు. 2024 లోక్‌సభ ఎన్నికలలో సమాజ్‌వాదీ పార్టీ 37 స్థానాలతో అద్భుత విజయం సాధించినప్పటికీ గత రెండేళ్ల ఎన్నికల పరిణామాలు, జాతీయ పార్టీల వైపు భారీ మొగ్గును సూచిస్తున్నాయి. 1989 తర్వాత కాంగ్రెస్ పతనం ప్రారంభమైనప్పటి నుండి ప్రాంతీయ పార్టీలు వివిధ రాష్ట్రాలలో బలం పుంజుకోవడం ప్రారంభమైంది. ఇది 25 ఏళ్ల సంకీర్ణ రాజకీయాలకు దారితీసింది.

# సింగరేణికి మరో ఆరు గనులు!



**హైదరాబాద్,**

సింగరేణి సంస్థ ప్రారంభించిన కొత్త గనులు ఉత్పత్తిలో దూసుకుపోతున్నాయి. 2024 -25 ఆర్థిక సంవత్సరంలో కొత్తగా ప్రారంభించిన నాలుగు గనుల నుంచి సంస్థ 22 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేసింది. దీంట్లో ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ నుంచి 10 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయగా..అలాగే కొత్తగూడెంలోని వీకే ఓసీ నుంచి 6.5 మిలియన్ టన్నులు, ఇల్లందులోని జేకే ఓసీ నుంచి 3.5 మిలియన్ టన్నులు, మంచిర్యాల జిల్లాలోని గోలేటీ ఓపెన్‌కాస్ట్ నుంచి 3 మిలియన్ టన్నుల చొప్పున బొగ్గును ఉత్పత్తిచేసింది. ఉత్పత్తిని పెంచుకోవడం కోసం కొత్తగా ఆరు బ్లాక్‌లను కైవసం చేసుకునేందుకు ప్రయత్నాలను ముమ్మరం చేసింది. వీటిలో చెన్నూరు సౌత్‌బ్లాక్, చింతగూడెం, వెంకటాపూర్, కోయగూడెం సహా మరో రెండు కోల్‌బ్లాక్‌లు ఉన్నాయి. ఈ ఆరు బ్లాక్‌లతో మరో 500 మిలియన్ టన్నుల బొగ్గును అధికంగా ఉత్పత్తి చేయవచ్చని సంస్థ అంచనావేసింది. ప్రస్తుతం రోజుకు 70 మిలియన్ టన్నుల బొగ్గును ఉత్పత్తి చేస్తుండగా, ఈ ఆరు బ్లాక్‌లతో 100 మిలియన్ టన్నులకు చేరుకుంటుందని సంస్థ సీఎండీ ఎన్ బలరాం ధీమాను వ్యక్తంచేశారు.

# చెన్నై షాపింగ్ మాల్‌లో ధమాకా ఆఫర్లు

**హైదరాబాద్,**

: ప్రముఖ దుస్తుల విక్రయ సంస్థ చెన్నై షాపింగ్ మాల్.. దసరా, దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ట్రిపుల్ ధమాకా ఆఫర్లను ప్రకటించింది. జీఎస్టీ తగ్గింపుతో కొనుగోలుదారులకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించాలనే ఉద్దేశంతో రూ.1,051 నుంచి రూ.2,625 లోపు ధర కలిగిన రెడీమేడ్ వస్త్రాల కొనుగోలుపై 6.25 శాతం తగ్గింపును ఇస్తున్నది. దీంతోపాటు ట్రిపుల్ ధమాకాలో భాగంగా స్పాట్‌గిఫ్ట్స్, కాంబో ఆఫర్లు, డిస్కౌంట్ కూడా అందిస్తున్నది. ఈ పండుగ వేళ మహిళలు, పురుషులతోపాటు అన్ని వయస్సు కలిగిన వారికి లక్షల డిజైన్ల వస్త్రాలను తగ్గింపు ధరతో విక్రయిస్తున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# తీసుకున్నది 8,100 కోట్లు.. ఇచ్చేది 2,400 కోట్లే..

## కాంగ్రెస్ నేత కంపెనీకి 5,700 కోట్ల రుణ మాఫీ!

**హైదరాబాద్,**

గాయత్రి ప్రాజెక్ట్స్ బెయిలౌట్‌తో బీజేపీ-కాంగ్రెస్ బంధం మరోసారి బట్టబయలైంది. అధికారం ఎవరిదైనా అంతిమంగా మనదే రాజ్యం అన్నట్టు ఈ సంప్రదాయ రాజకీయ ప్రత్యర్థుల మధ్య లోపాయికారి ఒప్పందాలు నడుస్తున్నాయి. ఓ కాంగ్రెస్ సీనియర్ నేత ప్రమోట్ చేస్తున్న గాయత్రి ప్రాజెక్ట్స్.. బ్యాంకులకు రూ.8,100 కోట్లు బకాయిపడి చేతులెత్తేసింది. ఈ లోన్లను వసూలు చేసుకునేందుకు నానా తంటాలు పడిన బ్యాంకర్లు.. చేసేదేమీ లేక న్యాయ పోరాటానికీ దిగారు. ఏండ్లు గడిచాక మేము ఇంతే ఇవ్వగలమని యాజమాన్యం చెప్పడం.. అదే మహాభాగ్యం అన్నట్టు బ్యాంకులు అంగీకరించడం.. చకచకా జరిగిపోయాయి. చివరకు చూస్తే బ్యాంకులకు వాటిల్లిన నష్టం రూ.5,700 కోట్లు. సామాన్యులు పైసా ఎగ్గొట్టినా ఊరుకోని బ్యాంకర్లు.. చిన్న-సన్నకారు రైతులకు రూపాయి రుణాన్ని కూడా మాఫీ చేయని అదే బ్యాంకర్లు.. కార్పొరేట్లకు మాత్రం వేల కోట్ల రుణాలను వదిలేస్తున్నారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వ పెద్దలు చేష్టలుడిగే చూస్తున్నారు.

### ఇదీ సంగతి..

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణ బకాయిల సెటిల్మెంట్‌కు గత వారం నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (ఎన్‌సీఎల్‌టీ) హైదరాబాద్ ధర్మాసనం ఆమోదం తెలిపింది. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థలైన కెనరా, బీవోబీ, పీఎన్‌బీ తదితర బ్యాంకుల నుంచి గాయత్రి ప్రాజెక్ట్స్ రూ.8,100 కోట్ల లోన్లు తీసుకుని ఎగవేసింది. కెనరా బ్యాంక్ రుణం వాటానే 24 శాతానికి సమానం. తర్వాత బీవోబీ (18%), పీఎన్‌బీ, ఐడీబీఐ బ్యాంక్ (11% చొప్పున)లున్నాయి. కాగా, రూ.2,400 కోట్ల వన్-టైం సెటిల్మెంట్ ప్లాన్‌తో ప్రమోటర్లు ముందుకు రాగా, దీనికి 97 శాతం బ్యాంకర్లు అంగీకరించారు. దీంతో చెల్లింపులకు ఎన్‌సీఎల్‌టీ 90 రోజుల గడువిస్తూ కేసును సెటిల్ చేసేసింది. రికవరీ రేటు 30 శాతమే.

### అమ్ముడుపోని ఆస్తులు

గాయత్రి ప్రాజెక్ట్స్ రుణాలు తీసుకున్నప్పుడు బ్యాంకుల వద్ద తనఖా పెట్టిన ఆస్తుల్ని కొనేవారే కరువయ్యారు. 2022 నవంబర్ నుంచి 2023 డిసెంబర్ వరకు బయ్యర్ కోసం బ్యాంకులు అన్వేషించినా ఫలితం శూన్యం. 2024 జనవరిలో తనఖా పెట్టిన ఆస్తుల విక్రయానికి బ్యాంకులు సిద్ధమవగా, రూ.474 కోట్లతో ప్రభుత్వ రంగ నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ ముందుకొచ్చింది. అయితే ఈ ఆఫర్‌ను బ్యాంకులు తిరస్కరించాయి. చివరకు బ్యాంకులు, గాయత్రి ప్రాజెక్ట్స్ ప్రమోటర్ల మధ్య సంప్రదింపులు సఫలం అవగా, రుణ చెల్లింపుల్లో భాగంగా తనఖా పెట్టిన దాదాపు 13 ఆస్తుల్లో ఏడింటిని అమ్మేందుకు గాయత్రి ప్రాజెక్ట్స్‌కు బ్యాంకులు అప్పగిస్తున్నాయి. ఇక రీ-పేమెంట్ ప్లాన్ కింద ప్రమోటర్ల నుంచి బ్యాంకులకు రూ.750 కోట్లు రానున్నాయి. మరో రూ.450 కోట్లు కంపెనీకున్న ఆర్బిట్రేషన్ క్లెయిముల బకాయిల ద్వారా రానుండగా, బ్యాంకుల వద్ద ఇప్పటికే రూ.160 కోట్లను డిపాజిట్, గ్యారంటీ కమీషన్లుగా గాయత్రి ప్రాజెక్ట్స్ పెట్టింది. ఆస్తుల అమ్మకం, మదుపరుల నుంచి నిధుల సమీకరణల ద్వారా మిగతా నగదు చెల్లింపులు (రూ.1,040 కోట్లు) జరుగనున్నాయి.

### మోదీ సర్కారు హయాంలో..

2015లోనే గాయత్రి ప్రాజెక్ట్స్‌ను ఆర్థిక, న్యాయపరమైన ఇబ్బందులు చుట్టుముట్టినట్టు చెప్తున్నారు. అయినప్పటికీ అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్న ఆ సంస్థకు మోదీ సర్కారు పెద్ద ఎత్తున వివిధ రంగాల్లో ప్రాజెక్టులను కట్టబెట్టడం గమనార్హం. దీంతో కాంగ్రెస్ అవినీతిపై గట్టిగా ఆరోపణలు చేసే బీజేపీ అగ్ర నేతలు.. తమకు అనుకూలంగా ఉంటే పార్టీలకతీతంగా మైత్రిని కొనసాగిస్తామని చెప్పకనే చెప్పారు. అయితే కేంద్రం తీసుకున్న అడ్డగోలు నిర్ణయాలు.. పలు కీలక ప్రాజెక్టులకు అర్ధాంతరంగా ఆగిపోయే పరిస్థితుల్ని తెచ్చిపెట్టాయి. ఇందుకు ఉదాహరణగా హైదరాబాద్‌లోని ఉప్పల్-నారపల్లి ఫ్లైఓవర్‌నే చెప్పుకోవచ్చు. జాతీయ రహదారి 163పై చేపట్టిన ఈ నిర్మాణం బాధ్యతల్ని 2018లో రూ.425 కోట్లకు గాయత్రి గెల్చుకున్నది. కానీ మధ్యలోనే ఆగిపోయింది. దీనిపై సర్వత్రా విమర్శలు వస్తున్నా.. కాంట్రాక్టర్‌ను మార్చాలని డిమాండ్లున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. పైగా ఈ ఏడాది మే నెలలో ఫ్లైఓవర్‌ను 10 నెలల్లో పూర్తి చేస్తామంటూ పరోక్షంగా గాయత్రీకి సంబంధిత కేంద్ర మంత్రి మద్దతివ్వడం విశేషం. ఇలా దివాలా తీసిన సంస్థకు ఎన్‌హెచ్‌ఏఐ నుంచి అనేక ప్రాజెక్టులు వచ్చాయి. అంతేగాక ఏపీ, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల్లో పలు నీటిపారుదల ప్రాజెక్టులనూ మోదీ సర్కారు అందించింది. కేవలం ఆరేండ్లలోనే రూ.20వేల కోట్లకుపైగా ప్రాజెక్టులను సొంతంగా, ఆయా సంస్థలతో కలిసి గాయత్రీ ప్రాజెక్ట్స్ సంస్థ పొందింది.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్ : గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

**బిజినెస్..**

# రేపటి నుంచి బిఎస్ఎన్ఎల్ 4జి సేవలు

## విజయవాడలో పిఎంతో సిఎం వీడియో కాన్ఫరెన్సు ద్వారా ప్రారంభం

అమరావతి బ్యూరో : దేశ వ్యాప్తంగా బిఎస్ఎన్ఎల్ 4జి నెట్‌వర్కు అధికారికంగా శనివారం నుంచి ప్రారంభం కానుంది. తద్వారా బిఎస్ఎన్ఎల్ సేవల్లో అంతరాయాలు తొలగనున్నాయి. దేశ వ్యాప్తంగా 4జి నెట్‌వర్కు సేవలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించనుండగా, రాష్ట్రంలో ఈ సేవలను సిఎం చంద్రబాబు, కేంద్ర మంత్రులు కె రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి విజయవాడలో ప్రారంభించనున్నారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ రాష్ట్ర అధికారులు విజయవాడలో ఏర్పాట్లు చేస్తున్నారు. విజయవాడలోని ఎ కన్వెన్షన్ హాలులో శనివారం ఉదయం 9:30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్సు ద్వారా నిర్వహించే ప్రారంభోత్సవ సభలో సిఎం చంద్రబాబు పాల్గొంటారని టెలికాం రాష్ట్ర చీఫ్ జనరల్ మేనేజర్ ఎం శేషాచలం తెలిపారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో 4జి నెట్‌వర్కు సేవలను రూపొందించామని తెలిపారు. దేశ వ్యాప్తంగా 92,600 సరికొత్త స్థలాల్లో రూ.37,000 కోట్ల వ్యయంతో టవర్లు ఏర్పాటు కానున్నాయని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు 4జి సేవలను విస్తరించనున్నట్టు తెలిపారు. 100 గ్రామాల్లోని సేవలను ప్రధాన మంత్రి ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించనున్నారని వివరించారు. రాష్ట్రంలో 5,985 ప్రాంతాల్లో టవర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో 1,232 టవర్స్ ఏర్పాటు చేశారని వివరించారు. 2,641 మారుమూల గ్రామాలకు కూడా 4జి సేవలను విస్తరించినట్టు ఆయన తెలిపారు.






ఈ రోజు పుట్ట రాకేష్ ఆరోగ్యం బాగా లేదని తెలుసు కొని రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి కొండా సురేఖ మేడం గారు ఖిలారంగల్ పడమర కోటాలో గల వారి నివాసనికి విచ్చేసి రాకేష్ ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసు కొని నీవు దైర్యంగా ఉండు అని ఆర్థిక సాయం చేసి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ముందుండి వైద్యం చేయిస్తాను హామీ ఇచ్చారు అలాగే ఆర్థికంగా అందరు సహకరించగలరు అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



ఈ రోజు ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం కార్యక్రమంలో గౌరవనీయులు, మంత్రి వర్యులు కొండా సురేఖ మేడం గారితో.



ఈరోజు 42 డివిజన్లో గిఫ్ట్ షాపు ఓపెనింగ్ చేయడం జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన శ్రీమతి శ్రీ గౌరవనీయులు మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ మేడంగారు మరియు మురళీధర్ రావు గారు రావడం జరిగింది మరియు డివిజన్లో ఉన్న కాంగ్రెస్ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ జై కొండ జై జై కొండ




ఇంటింటా ఇందిరమ్మ వెలుగులు.

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో

దూసుకుపోతున్న దేవరకద్ర

## కాంగ్రెస్ నేత జావీద్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ రఘురాం రెడ్డి

ఖమ్మం: నగర కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, పీసీసీ సభ్యులు మహమ్మద్ జావీద్ కుటుంబ సభ్యులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం పరామర్శించారు. జావీద్ నివాసానికి చేరుకున్న ఎంపీ, అక్కడ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జావీద్ కుమార్తెలు షెహలా జావీద్, మదిహాలను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ..



మహమ్మద్ జావీద్‌తో తనకు ఎంతో కాలంగా సన్నిహిత, వ్యక్తిగత అనుబంధం ఉందని గుర్తు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు నిరంతరం శ్రమించిన నిబద్ధత గల నాయకుడని కొనియాడారు. పార్టీ బలోపేతానికి ఆయన చేసిన కృషి వెలకట్టలేనిదని, జావీద్ మరణం పార్టీకి, నగరానికి తీరని లోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో..: నగర కాంగ్రెస్ అధ్యక్షులు దీపక్ చౌదరి, డీసీసీ సెక్రటరీ ముక్రం అలీ ఖాన్, నాయకులు కొప్పుల చంద్రశేఖర్, మాజీ కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, లకావత్ సైదులు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.









## ఇల్లందు పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టిన మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్.

ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనను మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ చేపట్టారు. మొదటి దశలో 24 వార్డులలో సుమారు 440 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా సుమారు 200 ఇందిరమ్మ ఇండ్లు పూర్తి అయినట్టు తెలిసింది. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఇల్లందులోని 24 వార్డులలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ దశల పరిశీలను చేపట్టిన ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ ఒకటి రెండు వార్డుల ఇందిరమ్మ ఇండ్ల పరిశీలనను పూర్తి చేసుకొని శుక్రవారం3వ వార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ గృహాల పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టారు. మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల్లో నిర్మాణ దశలో ఉన్న, అసంపూర్తిగా నిలిచిపోయిన, వివిధ కారణాల వల్ల నిర్మాణం ప్రారంభం కాని, మంజూరై పెండింగ్‌లో ఉన్న ఇందిరమ్మ గృహాలపై ప్రత్యేక పరిశీలన కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ తెలిపారు.ఇప్పటికే స్థానిక 1వ వార్డు, 2వ వార్డులో పరిశీలనలు నిర్వహించిన, ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, శుక్రవారం స్థానిక 3వ వార్డులో ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమాన్ని ప్రారంభించారు.3వ వార్డు కౌన్సిలర్ అజ్మీర వంశీ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ లబ్ధిదారుల ఇండ్ల వద్దకు వెళ్లి నిర్మాణ పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు.అసంపూర్తిగా ఉన్న గృహాలు, నిర్మాణం ప్రారంభం కాని ఇళ్లు, ఆర్థిక,ఇతర కారణాలతో పనులు నిలిచిపోయిన వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా మున్సిపల్



చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మాట్లాడుతూ, లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఆర్థిక పరిస్థితులను నిర్మాణం పూర్తికాని వైనం గురించి తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలోరాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, తగిన పరిష్కార చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని లబ్ధిదారులకు హామీ ఇచ్చారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో ఇదే విధంగా దశల వారీగా ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన కార్యక్రమం కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోస్థానిక 20వ వార్డు కౌన్సిలర్ ఇల్లందు పట్టణ కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్ , స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వచ్చా వెంకన్న, ఎండి నయీమ్, మహంకాళి శ్రీనివాస్, మేడిపల్లి దాస్,కవిత రెడ్డి, బొందిల విజయ, వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# బెల్లంకొండ సంపత్ నిబద్ధుడైన కవి

కవి, రచయిత, ఆదర్శ ఉపాధ్యాయులు, తెలంగాణ రచయితల సంఘం జంట నగరాల శాఖ





ప్రధాన కార్యదర్శి డాక్టర్ బెల్లంకొండ సంపత్ కుమార్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఈరోజు సాయంత్రం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో అభినందన సభ జరిగింది. అతిథులుగా కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డా. నందిని సిధారెడ్డి, కవి, గాయకులు ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, టి ఎన్జీవో పూర్వ అధ్యక్షులు దేవీ ప్రసాద్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు విరాహత్ అలీ, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి. శంకర్, కవులు, రచయితలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. తెలంగాణ రచయితల సంఘం ఆధ్వర్యంలో సంపత్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం రెండు సదస్సులుగా జరిగింది. మొదటి సదస్సులో సంపత్ కుమార్ రచనలు, వ్యక్తిత్వం గురించి వక్తలు ప్రసంగాలు చేశారు. సంపత్ కుమార్ కవిత్వం గురించి డాక్టర్ నాళేశ్వరం శంకరం, మెదక్ జిల్లా సాహిత్య చరిత్ర గురించి డా. వి. శంకర్, బాల సాహిత్యం గురించి డాక్టర్ వి ఆర్ శర్మ, ఉపాధ్యాయుడుగా సంపత్ గురించి ప్రకాశ్ ప్రంగించారు. ఈ సందర్భంగా డా. నందిని సిధారెడ్డి మాట్లాడుతూ బెల్లంకొండ సంపత్ కుమార్ సమాజాన్ని చదివిన కవి. సాహిత్యాన్ని బాధ్యతగా భావించాడు. సుకుమార హృదయుడు. సున్నితంగా స్పందిస్తాడు. సమాజ మార్పు కోసం రచనలు చేశాడు. అన్నారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ సంపత్ కుమార్ ది అరుదైన వ్యక్తిత్వం. ప్రచార యావ ఏ మాత్రం ఉండదు. నిశ్శబ్ద శ్రామికుడు. ఈ కాలానికి అవసరమైన వ్యక్తి. ఈ కాలానికి అవసరమైన సృజనకారుడు అని ప్రశ్నించారు. దేవీ ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగ నిర్వహణలో సంపత్ కుమార్ ఎంతో నిబద్ధత గల వారు. ఉపాధ్యాయులకు ఆయన ఆదర్శం అన్నారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు విరాహత్ అలీ మాట్లాడుతూ సంపత్ కుమార్ కేవలం పాఠాలు మాత్రమే కాకుండా జీవిత పాఠాలు కూడా బోధించారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెరసం జంట నగరాల శాఖ అధ్యక్షులు కందుకూరి శ్రీరాములు, డా. తూర్పు మల్లారెడ్డి, తిరునగరి శ్రీనివాస్, గడ్డం సులోచన, యరకల యాదయ్య, నక్క హరికృష్ణ, గుండెల్లి ఇస్తారి, రుద్రంగి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

చెర్వుగట్టు రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్తలుగా నియమించినందుకు ప్రభుత్వ విప్ గౌరవ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంగారికి కృతజ్ఞతలు తెలియజేసిన నూతన కమిటీ నార్కట్‌పల్లి మండలం చెర్వుగట్టు గ్రామంలోని శ్రీ శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి






ఆలయ నూతన ధర్మకర్తలుగా నియమితులైన పాలకవర్గ సభ్యులు శుక్రవారం ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పన, ఆలయ పరిపాలనను మరింత పారదర్శకంగా నిర్వహించే దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే ఆలయ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను పరిరక్షిస్తూ, భక్తుల విశ్వాసాలకు, మనోభావాలకు అనుగుణంగా సేవలు అందించాలని పాలకవర్గ సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే గారు హామీ ఇచ్చారు.



# నాంపల్లి హజ్ హౌజ్ లో హజ్ యాత్రికుల

# బస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమం









ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హాజరైన మంత్రి అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ, ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్, ఎమ్మెల్సీ మీర్జా రియాజ్,
౦+వీ=జు×ూ ప్రెసిడెంట్ ఫహీముద్దీన్ ఖురేషి, హజ్ కమిటీ చైర్మన్ గులామ్ అఫ్జల్ బియాబని, వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ, ౦+వీఖీజ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ ప్రెసిడెంట్ తాహెర్ బిల్ హమద్, తదితరులు. హాజరైన ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ నాంపల్లి హజ్ హౌజ్ లో హజ్ యాత్రికుల బస్సుల ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు....సంక్షేమంలో మైనారిటీల వాటాను వారికి అందిస్తున్నాం గత ఏడాది హజ్ యాత్రకు వెళ్లి బస్సు ప్రమాదంలో 44 మంది మృతి చెందారు. ప్రతీ మృతడి కుటుంబానికి రూ. 5 లక్షల పరిహారం ఇచ్చి మన ప్రభుత్వం ఆ కుటుంబాలను ఆదుకుంది. ఉద్యోగాలలో, సంక్షేమ పథకాలలో మైనారిటీలకు దక్కాల్సిన వాటాను వారికి అందిస్తున్నాం విదేశీ విద్య విషయంలోనూ మైనారిటీలకు స్కాలర్షిప్ లు అందిస్తున్నాం వైట్ కాలర్ జాబ్స్ కంటే ప్రస్తుతం బ్లూ కాలర్ జాబ్స్ కు డిమాండ్ ఎక్కువగా ఉంది అమెరికా కంటే జర్మనీ, జపాన్ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా అందుబాటులో ఉన్నాయి అందుకే ఐటీఐలను ఏటీసీలుగా అప్ గ్రేడ్ చేసి యువతకు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాం. హైదరాబాద్ లో చాలామంది మైనారిటీ సోదరులు ఆటో నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న అన్ని ఆటోలకు ఉచితంగా రెట్రో ఫిట్టింగ్ చేసి ఈవీ ఆటోగా మార్చాలని నిర్ణయించాం దీంతో ఆటో డ్రైవర్లకు డబ్బులు ఆదా అవుతాయి. ఇరాన్, ఇరాక్ యుద్ధంతో విమాన ఇంధన ఛార్జీలు పెరిగాయి దీంతో విమాన ప్రయాణం ఛార్జీలు పెరిగాయి హజ్ యాత్రికులపై ఎలాంటి భారం పడకుండా ఆ భారాన్ని తెలంగాణ ప్రభుత్వమే భరిస్తోంది.
మాకు హిందూ ముస్లిం భేదాభిప్రాయం లేదు హిందూ ముస్లిం భాయీ భాయీ ాా×= పేరుతో తెలంగాణలో ఓట్లు తొలగించాలని చూస్తున్నారు ఇతర రాష్ట్రాల్లో జరిగినట్లు మన రాష్ట్రంలో జరగనివ్వద్దు మనందరం కలిసికట్టుగా దీనిని ఎదుర్కోవాలి సంక్షేమం అభివృద్ధిలో మైనారిటీల వాటా వారికి అందిచేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది అభివృద్ధిలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలపాలి



యాదాద్రి భువనగిరి జిల్లా :-
రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ యంపిటిసి తిమ్మపురం మహేందర్ రెడ్డి గారి తండ్రి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..



కేతపల్లి మండలం తుంగతుర్తి గ్రామానికి చెందిన కీర్తి సత్యనారాయణ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన.,
ప్రజా గాయిని, ఉద్దీపన ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ వేముల పుష్పక్క గారు..




నల్గొండ పట్టణానికి చెందిన భీరం జగన్ మోహన్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి., కట్టంగూర్ పట్టణానికి చెందిన గందమల్ల యాదమ్మ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన., ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే శ్రీ వేముల వీరేశం గారు..





RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## ఆట







# ఐపీఎల్‌లో రోహిత్ శర్మ సరికొత్త చరిత్ర..!

భారత క్రికెట్ దిగ్గజం, ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఐపీఎల్ చరిత్రలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. వాంఖడే స్టేడియం వేదికగా జరిగిన ఉత్కంఠభరిత పోరులో రోహిత్ తన బ్యాటింగ్‌తో విరుచుకుపడటమే కాకుండా, అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా విరాట్ కోహ్లీని వెనక్కి నెట్టాడు. ప్రస్తుతం ఈ రికార్డు రేసు ఆసక్తికరంగా మారింది.సోమవారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్ రోహిత్ శర్మకు ఐపీఎల్ కెరీర్‌లో 277వ మ్యాచ్. ఈ మ్యాచ్‌తో ఆయన రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (276 మ్యాచ్‌లు) రికార్డును అధిగమించాడు. ప్రస్తుతం ఐపీఎల్‌లో అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల జాబితాలో చెన్నై సూపర్ కింగ్స్ దిగ్గజం ఎంఎస్ ధోనీ 278 మ్యాచ్‌లతో అగ్రస్థానంలో ఉన్నాడు. ధోనీ రికార్డుకు రోహిత్ కేవలం ఒక్క అడుగు దూరంలోనే ఉండటం విశేషం.

# బుమ్రా వరుస వైఫల్యాలు


**2026 ఐపీఎల్? సీజన్ ముంబయి ఇండియన్స్? స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు పెద్దగా కలిసి రావడం లేదు. ముప్పావు వంతు సీజన్? ముగిసనా ఇప్పటిదాకా అతడి నుంచి ఆశించిన రేంజ్ పర్ఫార్మెన్స్ రాలేదు. ప్రపంచంలోనే టాప్ క్లాస్ బౌలరైన బుమ్రా ఇలా వరుసగా విఫలమవుతుండడంపై అభిమానులు కూడా ఆందోళన చెందుతున్నారు. అసలు అతడికి ఏమైందంటూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. ఫిట్?నెస్ పరంగా ఎలాంటి ఇబ్బంది లేకపోయినా ఇలా బౌలింగ్ చేయడంపై అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ దీనిపై స్పందించాడు. బుమ్రా ఈ సీజన్?లో విఫలమవుతుండానికి గల కారణాలు వెల్లడించాడు.**

బుమ్రా ప్రయత్నంలో ఎలాంటి లోపం లేదని గావస్కర్ అన్నాడు. అతడు ప్రతీ మ్యాచ్?లో ముందు వికెట్లు పడగొట్టడానికే కృషి చేస్తున్నాడని అన్నాడు. అయితే అతను మరీ ఎక్కువగా ప్రయత్నించడం వల్ల తన నేచురాలిటీని కోల్పోతున్నాడని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు తాజాగా ఐపీఎల్ ఓటీటీ పార్ట్?నర్? జియోస్టార్?లో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశాడు. "బుమ్రా తన అత్యుత్తమ ప్రదర్శననే ఇస్తున్నాడు. కానీ, అతడు మరీ ఎక్కువ అదనపు ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తోంది. అతడు వికెట్లు తీసే అవకాశాలను సృష్టిస్తున్నాడు. కానీ అతడికి కలిసిరావట్లేదు. ముఖ్యంగా బుమ్రాలో బౌలింగ్ వేగం కూడా తగ్గింది. అతడు 'స్లో బాల్' కు స్పెషలిస్ట్. అయితే స్లో బంతులు సంధించనప్పుడు లెంగ్త్ కాస్త మరీ ముందుకు పడుతోంది. ఇదివరకు బుమ్రా లైన్ అండ్ లెంగ్త్ సరిగ్గా ఉండేది" "ఇప్పుడు బంతి లెగ్ స్టంప్ వైపునకు జరుగుతోంది. సాధారణంగా బుమ్రా నో బాల్ వేయడు. కానీ ఈ సీజన్‌లో అతను ఇప్పటికే దాదాపు ఏడు నో బాల్స్ వేశాడు. బుమ్రా చేస్తున్న ప్రయోగాలు అతని లయను దెబ్బతీస్తున్నాయి. దీంతో కీలక దశలో అతడు ప్రభావం చూపించలేకపోతున్నాడు. చిన్న విషయాలను కూడా మరీ సంక్లిష్టంగా మారుస్తున్నాడు. అదే అతడికి నష్టం కలిగిస్తోంది. అందుకే బుమ్రా మళ్లీ తన బేసిక్స్?కు తిరిగి వెళ్లాలి. కొత్త విషయాలను ప్రయత్నించడం అతని లయపై ప్రభావం చూపుతోంది. పైగా అదృష్టం కలిసిరావట్లేదు" అని గావస్కర్ అన్నాడు. బుమ్రాకు కొంత విశ్రాంతినివ్వాలని భారత మాజీ బ్యాటింగ్ కోచ్ సంజయ్ బంగర్ అన్నాడు. "బుమ్రా విషయంలో యాజమాన్యం ఆలోచించాలి. అతడు 100 శాతం శారీరకంగా ఫిట్?గా ఉన్నాడా? అని అతడితో కూర్చొని చర్చించాలి. ఒకవేళ ఫిట్?గా లేదని భావిస్తే 'ఒకట్రెండు మ్యాచ్?లు విశ్రాంతి తీసుకోవాలనుకుంటున్నారా?' అని అడగాలి కూడా. శారీరకంగా, మానసికంగా తనను తానుగా కమ్?బ్యాక్ ఇవ్వడానికి బుమ్రా కొంతకాలం ఆటకు దూరంగా ఉంటే ప్రయోజనం కలుగవచ్చు" అని సంజయ్ బంగర్ పేర్కొన్నాడు. ప్రస్తుత సీజన్?లో బుమ్రా 10 మ్యాచ్‌ల్లో ఆడాడు. ఇందులో 37 ఓవర్లు బౌలింగ్ చేసిన బుమ్రా 8.89 ఎకానమీతో 329 పరుగులు ఇచ్చుకున్నాడు. కేవలం మూడే వికెట్లు పడగొట్టాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లోనూ నాలుగు ఓవర్లలో 45 పరుగులు ఇచ్చాడు. ఇందులో ఏకంగా మూడు వైడ్లు, మూడు నో బాల్స్ వేశాడు. ఒక్క వికెట్ కూడా పడగొట్టలేదు.




RNI.No. TELTEL/2010/32434
అన్వేషనేత్రం
ఎడిటర్: గోళ్ల రమేష్ తెలుగు దినపత్రిక

## సినిమా CINEMA




# పెద్ది ఎడిటింగ్ వర్క్ పూర్తి

## 4న విడుదలకు రంగం సిద్ధం

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ డైరెక్టర్ బుచ్చి బాబు సాన కాంబినేషన్‌లో వస్తున్న పెద్ది గురించి అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ చిత్ర ఎడిటింగ్ వర్క్ పూర్తయినట్లు చిత్రబృందం తాజాగా ప్రకటించింది. ఈ సినిమా అవుట్‌పుట్ చిత్ర బృందం ఎంతో సంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. మరోవైపు ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. జూన్ 4న విడుదల కానున్నప్పటికీ, అంతకంటే ఒకరోజు ముందే అంటే జూన్ 3న భారీ స్థాయిలో ప్రీమియర్ షోలు ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా.. శివరాజ్ కుమార్, జగపతి బాబు, బోమన్ ఇరానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండగా, మైత్రీ మూవీ మేకర్స్ మరియు సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి. ఓవర్సీస్‌లో మే 7 రాత్రి నుంచి 'పెద్ది' అడ్వాన్స్ బుకింగ్స్ ప్రారంభం కానున్నట్లు నిర్మాణ సంస్థ తెలిపింది. విడుదల తేదీ దగ్గరపడుతుండడంతో టీమ్ ప్రచారం జోరు పెంచింది. తాజాగా సినిమా ఆర్ట్ డైరెక్టర్ అవినాశ్ కొల్లా పాల్గొని, పెద్ది గురించి పలు విశేషాలు పంచుకున్నారు. 'పెద్ది'లో 70–80ల మధ్య విజయనగరం బ్యాక్‌డ్రాప్ ఉంటుందన్నారు. పొలం గట్టుపై కూర్చొని క్రికెట్ చూస్తే ఎలాంటి ఫీలింగ్ కలుగుతుందో.. ఈ సినిమా చూసినా అదే ఫీలింగ్ కలుగుతుందన్నారు. మరోవైపు త్వరలోనే దీని ట్రైలర్ రానున్నట్లు వార్తలు వస్తున్నాయి.


# అగధ టీజర్ విడుదల

కామాక్షి భాస్కర్ల ప్రధానపాత్రలో నటించిన చిత్రం 'అగధ'. ఎమ్మెస్ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా టీజర్‌ను విడుదల చేశారు. విశ్వంలో ఎన్నో అతీత శక్తులు దాగున్నాయంటూ ప్రారంభమైన ఈ టీజర్ సినిమాపై ఆసక్తి కలిగిస్తోంది. 'అగధ' ముందు ఎవరి ఆటలు సాగవంటూ చెప్పే డైలాగ్ పాత్ర ప్రాధాన్యతను తెలియచేస్తోంది. ప్రతిక్షణం ప్రేక్షకుడికి ఉత్కంఠ కలిగించాలన్నదే తన ప్రయత్నమని డైరెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. విజువల్ ఎఫెక్ట్స్, గెటప్స్, ఆ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ , భయం గొలిపే లొకేషన్లు, విచిత్రమైన ఎక్స్ప్రెషన్స్ , మధ్య మధ్యలో ఆసక్తి రేకెత్తించే డైలాగ్స్ ఆకట్టుకుంటున్నాయి. 'ఆ వీడియోలో నువ్వు ఏం చూసావమ్మా' అని అడిగితే, ఒక అమ్మాయి భయంతో వణికిపోతూ 'అగ్... అగ్... అగధ' అని చెప్పడంతో 'అగధ' అంటే ఎవరు అనే ఆసక్తి కలుగుతుంది. 'అగధ' వచ్చేసిందమ్మా. 'అగధ' ముందు ఎవ్వరి ఆటలు సాగవు. రా... 'అగధా? రా'అంటూ వినిపించే డైలాగ్స్ తో టీజర్ తాలూకు ఉత్కంఠ పీక్ లెవెల్ కి చేరినట్టుగా అనిపిస్తుంది. త్వరలో ట్రైలర్ ను విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



# కార్తీతో మ్యాడ్ డైరెక్టర్ మూవీ

తమిళ స్టార్ హీరో కార్తీ, టాలీవుడ్ యంగ్ డైరెక్టర్ కళ్యాణ్ శంకర్ కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతుందనే విషయం తెలిసిందే. తాజాగా ఈ క్రేజీ ప్రాజెక్ట్ హైదరాబాద్‌లో ఘనంగా ప్రారంభమైనట్లు తెలుస్తుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రూపొందుతున్న ఈ చిత్రం పూజా కార్యక్రమంతో అధికారికంగా పట్టాలెక్కింది. టాలీవుడ్‌లో 'మ్యాడ్' ,'మ్యాడ్ స్క్వేర్' చిత్రాలతో సూపర్ హిట్స్ అందుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్, ఇప్పుడు హీరో కార్తీతో ఒక భారీ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌ను ఎ÷–లాన్ చేశారు. ఈ సినిమాలో కార్తీ సరసన మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటించబోతుంది. నేడు హైదరాబాద్‌లో జరిగిన ముహూర్తపు వేడుకలో చిత్ర యూనిట్ సభ్యులు మరియు పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నట్లు సమాచారం. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. కార్తీకి తెలుగులో ఉన్న క్రేజ్, కళ్యాణ్ శంకర్ మార్క్ హ్యూమర్ తోడవడంతో ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేయడం ఖాయమని ఫ్యాన్స్ భావిస్తున్నారు. త్వరలోనే ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.




Printed Published and owned by Golla Ramesh, No.8-4-111, NG. Colony, Ramagiri, Nalgonda-508001 Telangana State, Printed at Prabhu publication H.No.6-4-111. NC Colony Ramaghir, Nalgonda-508001 Telangana State Publisheds H.No.6-4-111. NG. Colony, Ramagiri, Netponde-508001 Telanagan Stsos, Editor T Golla RN.No. TELTEL/201002434